జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 312, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -16 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, 14 ఏళ్లు సీఎం

## - నా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు ప్రజాసేవ

### రాష్ట్రంలో అందరూ నెలకు ఒక రోజు స్వచ్ఛాంధ్ర కోసం పనిచేయాలి.

- ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాం
- పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్క్ లో చెత్తను తొలగించారు
- స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం అమలుచేస్తున్నాం





అమరావతి : : పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్క్ లో చెత్తను తొలగించారు. వారి సమస్యలు తెలుసు కున్నారు. స్వచ్ఛాంధ్ర మనందరి బాధ్యతని సీఎం పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "వేస్ట్ టు ఎనర్జీ కింద, కుళ్లిపోయిన కూరగాయల నుంచి సంపదను సృష్టించే ప్రయో గాత్మక ప్రయత్నం తణుకులో చేస్తు న్నాం. ఇది సక్సెస్ అయితే, రాష్ట్ర మంతటా అమలు చేస్తాం. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్య క్రమం పెట్టాం. రాష్ట్రంలో అం దరూ నెలకు ఒక రోజు స్వ చ్ఛాంధ్ర కోసం పనిచేయాలి. అలా గే, మన ఆరోగ్యం కా పాడుతూ, మన కోసం మిగతా..2లో

**ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో....**

- 9 ఏళ్లు సమైక్యాంధ్ర సీఎంగా,ం మొత్తంగా 14 ఏళ్లకు పైగా సీఎంగా ఉన్నాను
- రాష్ట్రంలో తొమ్మిది నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదున్నారు
- 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే పని చేయాలని చంద్రబాబు నిర్దేశించారు
- మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయి

## తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు: కిషన్ రెడ్డి



త్రిభాషా విధానం కొత్తదేమీ కాదన్న కిషన్ రెడ్డి

హిందీని బలవంతంగా రుద్దుతున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆవేదన

పునర్విభజనతో సీట్లు తగ్గవన్న కిషన్ రెడ్డి

## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం... ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!



2లో

- ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమం
- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేసే వారికి అవార్డులు
- పార్టీలకు అతీతంగా అవార్డుల ప్రదానం ఉంటుందన్న కూటమి ప్రభుత్వం

## హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు: పవన్ కళ్యాణ్



2

జయకేతనం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం

సోషల్ మీడియాలో స్పందించిన జనసేనాని

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు

అమరావతి : జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. మిగతా..2లో

## 214 మంది పాక్ సైనికులను హతమార్చాం : బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన



2

న్యూఢిల్లీ : పొరుగుదేశం పాకిస్థాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ నుంచి బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది పాక్ సైనికులను హతమార్చినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ తాజాగా ప్రకటించింది. తమ రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని పాక్ ఆర్మీకి విధించిన 48 గంటల గడువు శుక్రవారంతో ముగిసినట్లు పేర్కొంది. పాక్ ప్రభుత్వం నుంచి మిగతా..2లో

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం... పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?



2

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ దూకుడు

దేశాలపై సుంకాలు, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్న అధ్యక్షుడు

ట్రంప్ పరిశీలనలో 41 దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశం

## తెలంగాణ అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి





కాంగ్రెస్ సర్కారు అహంకారంతో వ్యవహరిస్తోందన్న పల్లా

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ భట్టి కౌంటర్

మహిళా వర్సిటీని ఏనాడైనా సందర్శించారా అంటూ ప్రశ్న

హైదరాబాద్ : తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కొక్కడి తోడ్కలు తీస్తా..

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

### చంద్రశేఖర్ రావ్... నీ పిల్లలకు చెప్పు... మాట జారితే ఫలితం అనుభవిస్తారు: సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- తన కుటుంబ సభ్యులపై దారుణ పోస్టులు పెడుతున్నారన్న రేవంత్
- జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదని స్పష్టీకరణ
- ఐ అండ్ పీఆర్ మంత్రి జర్నలిస్టు సంఘాలతో సమావేశం కావాలని సూచిస్తున్నాను
- ఆత్మగౌరవం చంపుకుని పదవికోసం లాలూచిపడే రాజకీయం నేను చేయను
- ఇక కుదరదు చంద్రశేఖర్ రావ్ అంటూ నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి

హైదరాబాద్ : సోషల్ మీడియాలో తన కుటుంబ సభ్యుల పట్ల దారుణమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ధ్వజమెత్తారు. పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించి విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆడబిడ్డల గురించి అసభ్యంగా పోస్టులు పెట్టేవాళ్లు జర్నలిస్టులా? అని ప్రశ్నించారు. హద్దులు దాటి నోరు జారితే ఫలితం మరోలా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు విధి విధానాలు నిర్ణయిస్తామని అన్నారు. "ఐ అండ్ పీఆర్ లేదా డీపీవీపీ ఆమోదించిన పత్రికలు, ప్రసార సాధనాల వాళ్లు ఇచ్చిన ఐడీ కార్డులు ఉన్నవాళ్లు జర్నలిస్టులా, లేక, ఎవడు పడితే వాడు ఏదో ఒక టీవీ, యూ ట్యూబ్ చానల్ పెట్టుకుని నోటికొచ్చినట్టు మాట్లా డేవాళ్లు జర్నలిస్టులా? మమ్మల్ని ఇష్టా రాజ్యంగా మాట్లాడుతున్నారు. ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం... ఆ భాష వింటు ంటే రక్తం మరుగుతోంది. కుటుంబ సభ్యు లను అంతేసి మాటలు అంటుంటే... మీరసలు మనుషులే అని వాళ్లను అడుగుతున్నా... మిగతా..2లో



జర్నలిస్టు అనే పదానికి అర్థం ఏంటో జర్నలిస్టు సంఘాలు చెప్పాలని సీఎం అన్నారు. ఎవరు జర్నలిస్టులో లిస్టు ఇవ్వండి. ఆ జాబితాలో ఉన్నవారు ఇలా తప్పుచేస్తే ఏ శిక్ష విధిస్తారో మీరు నిర్ణయించండి. ఆ లిస్టులో లేని వారిని క్రిమినల్ కిందనే చూస్తామన్నారు. ఎలాంటి గుర్తింపు లేకుండా, యూ ట్యూబ్ ఛానెళ్లు పెట్టుకొని అసభ్య పదజాలంతో ఇష్టం ఉన్నట్లు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా? లేక ఐ అండ్ పీఆర్, డీపీవీపీ ఆమోదించిన పత్రికలు, ప్రసార సాధనాలు ఇచ్చే ఐడీ కార్డులు కలిగిన వారు జర్నలిస్టులా అని ప్రశ్నించారు.

## ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారు: రేవంత్ రెడ్డి



2లో

- ప్రధానిని కలవడంలో రాజకీయం ఏముంటుందన్న రేవంత్ రెడ్డి
- ఢిల్లీ పర్యటన పేరుతో దుబారా చేయడం లేదని విమర్శ
- కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని వ్యాఖ్య

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు హరిరామజోగయ్య బహిరంగ లేఖ



2

రాజధాని పేరిట ఇప్పటికే రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశారన్న జోగయ్య

మరో రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడి

మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్న

## పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే స్పందన



వ్యక్తిగతంగా హిందీ కానీ, ఇతర భాషలను నేర్చుకోవడానికి కానీ తాము వ్యతిరేకం కాదని వ్యాఖ్య

తమిళ రాజకీయాలపై పవన్ కు అవగాహన ఉండకపోవచ్చన్న ఇళంగోవన్ 2

భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారన్న సయీద్ హాఫీజుల్లా

అమరావతి : హిందీ, త్రిభాషా సూత్రం విషయంలో కేంద్ర ప్రభుత్వానికి, డీఎంకే ప్రభుత్వానికి మధ్య పెను వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

## కేసీఆర్ వందేళ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి..

## బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ ఫైర్



హైదరాబాద్ : : భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనమా వ్యవస్థలను నడుపు తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించారు. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని.. మహిళా గవ ర్నర్ ను అవమానించేలా వ్యవహరించారని సీఎం విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను సంస్థలను గౌరవించుకుంటూ ముందుకు వెళు తున్నామన్నారు.

రోజా ఇంట్లో రొయ్యల పులుసు-కేసీఆర్ కు రేవంత్ సవాల్..!!

అజ్ఞానాన్నే విజ్ఞానం అనుకుంటున్నారు.. సీని యర్లమని, పదేళ్లు మంత్రులుగా చేసినమని చెప్పు కునేవాళ్లు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారని..

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## 214 మంది పాక్ సైనికులను హతమార్చాం : బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన

మొదటి పేజి తరువాయి

ఎలాంటి స్పందన రాకపోవడంతో బందీలుగా అదుపులోకి తీసుకున్న 214 మంది పాక్ సైనికులను చంపేసినట్లు ప్రకటించింది. క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ ను బలోచిస్తాన్ రెబల్స్ మంగళవారం హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో 440 మంది ప్రయాణికులు ఉన్నారు. దాంట్లో 21 మంది పౌరులు, నలుగురు సైనికులు మృతిచెందారు. అయితే జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసిన తీవ్రవాదులందిరినీ హతమార్చి బందీలను విడుదల చేసినట్టు పాకిస్థానీ సైన్యం బుధవారం ప్రకటించింది. 30 గంటల ఆపరేషన్ తర్వాత 33 మంది తీవ్రవాదులను కాల్చివేశామని, 21 మంది ప్రయాణికులు, నలుగురు పాకిస్థానీ సైనిక సిబ్బంది కూడా మరణించారని పాక్ ప్రకటించింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటనలో తమ ఆపరేషన్ ముగిసిందని పాక్ సైన్యం చేసిన ప్రకటనను బలూచ్ లిబరేషన్ ఖండించింది. తప్పుడు ప్రచారం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పాకిస్థానీ సైన్యం ప్రయత్నిస్తోందని బీఎల్ఏ ఆరోపించింది. ఖైదీల మార్పిడికి తాము ప్రతిపాదించగా పాకిస్థాన్ చర్చలకు నిరాకరించి తన సైనికులను గాలికి వదిలేసిందని గ్రూపు ఆరోపించింది. యుద్ధ క్షేత్రంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు స్వతంత్ర జర్నలిస్టులను పంపాలని పాక్ ప్రభుత్వానికి బీఎల్ఏ ప్రతిపాదించింది. తమ సభ్యులకు, పాకిస్థాన్ భద్రతా సిబ్బందికి మధ్య భీకర పోరు కొనసాగుతోందని, పాకిస్థానీ దళాలు భారీ నష్టాన్ని చవిచూస్తున్నాయని బీఎల్ఏ వెల్లడించింది. పాకిస్థానీ సైన్యం యుద్ధ రంగంలో గెలిచింది కాని బందీలను విడుదల చేసింది కాని లేదని బీఎల్ఏ తెలిపింది.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం... పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్...?

న్యూఢిల్లీ : రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తన, మన అనే భేధాలు లేకుండా దేశాలపై సుంకాలు విధించడం, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్, భూటాన్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 41 దేశాలకు చెందిన పౌరులు యూఎస్ లో అడుగు పెట్టకుండా ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నారని సమాచారం. ప్రయాణ ఆంక్షలు విధించాలనుకుంటున్న 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు తెలుస్తోంది. మొదటి గ్రూపులో 10 దేశాలు ఉండగా... ఈ దేశాల పౌరులకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేయనున్నారట. ఈ గ్రూపులో ఆఫ్ఘనిస్థాన్, ఉత్తరకొరియా, క్యూబా, ఇరాన్, సిరియా తదితర దేశాలు ఉన్నాయి. ఇక రెండో గ్రూపులో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలను అమలు చేయనున్నారని సమాచారం. ఈ దేశాల వారికి పర్యాటక, విద్యార్థి వీసాలతో పాటు ఇతర వలస వీసాలను జారీ చేయకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, వీటికి కొన్ని మినహాయింపులు ఉండే అవకాశాలున్నాయి. అలాగే మూడో గ్రూపులో పాకిస్థాన్, భూటాన్, మయన్మార్‌తో సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు సమాచారం. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ లోపాలను పరిష్కరించడానికి ప్రయత్నాలు చేయకపోతే ఆయా దేశాల పౌరులకు యూఎస్ వీసా జారీని పాక్షికంగా నిలిపివేయడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ జాబితాలో మార్పులు ఉండవచ్చని, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇంకా దీనిని ఆమోదించాల్సి ఉందని సమాచారం.

## తెలంగాణ అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి

మొదటి పేజి తరువాయి

దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. భట్టి విక్రమార్క ఆరోపణలపై పల్లా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాం (2014-2023) లో 30 మందికి పైగా వీసీలను నియమించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు. దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

## ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పెద్దన్న లాంటి వారని, అలాంటి వ్యక్తిని తాను కలవడంలో రాజకీయం ఏముంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటన పేరుతో తాను దుబారా చేయడం లేదని వెల్లడించారు. ప్రధాని, కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు రాష్ట్రాల అభి ,వృద్ధికి దోహదపడతాయని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోదీని కలిశానని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానిని గౌరవించే విజ్ఞత తమదని, కానీ రాజకీయాల విషయానికి వచ్చినప్పుడు తాను కాంగ్రెస్ నేతను, మోదీ బీజేపీ నాయకుడు అని స్పష్టం చేశారు. అవసరమైతే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఢిల్లీకి తీసుకు వెళతామని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నాలుగుసార్లు కలిశామని, నిర్మలా సీతారామన్, అమిత్ షాలను కూడా కలిసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌ను నాశనం చేశారని ఆరోపించారు. చెరువులు, కుంటలు మాయం చేశారన్నారు. నగరంలోని అపార్టుమెంట్లకు తగిన డ్రైనేజీ వ్యవస్థ లేదని ఆయన అన్నారు. చెరువులను, కుంటలను పునరుద్ధరించాలని తాము ప్రయత్నిస్తుంటే అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడేలా నగరాన్ని నిర్మించాలని చూస్తే అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు హరిరామజోగయ్య బహిరంగ లేఖ

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు హరిరామజోగయ్య బహిరంగ లేఖ రాశారు. గుంటూరు, కృష్ణ జిల్లాల్లో రాజధాని పేరిట ఇప్పటికే సుమారు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశారని... మరో రూ. 50 వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారని లేఖలో ఆయన తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం శాసనసభ, శాసనమండలి, హైకోర్టు, ప్రభుత్వ కార్యాలయాల కోసం ఖర్చు చేయడం మంచిదేనని... కానీ మిగిలిన జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఉభయగోదావరి జిల్లాలను దత్తత తీసుకుంటానని వారాహి సభలో పవన్ కల్యాణ్ చెప్పారని... ఆ జిల్లాల అభివృద్ధి కోసం ఏం చేశారో పవన్ చెప్పాల్సిన అవసరం ఉందని జోగయ్య పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రోడ్లు, రవాణా, పరిశ్రమలు, వ్యవసారం, వ్యాపారం, ఓడరేవులు తదితర అంశాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఏళ్ల తరబడి సమగ్ర అభివృద్ధికి నోచుకోని ఉభయ గోదావరి జిల్లాలకు కూటమి ప్రభుత్వం ఏయే పథకాలకు ఎంతెంత ఖర్చు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని జోగయ్య డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు ప్రతి ఏడాది ఎంత ఖర్చు చేశారనే దానిపై శ్వేతపత్రం విడుదల చేస్తే ప్రజలు సంతోషిస్తారని సూచించారు.

## పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే స్పందన

మొదటి పేజి తరువాయి



తాజాగా నిన్న జనసేన ఆవిర్భావ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... దక్షిణాదిపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారని... అలాంటప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి ఎందుకు డబ్ చేస్తున్నారని ప్రశ్నించారు. మీకు డబ్బులేమో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల నుంచి కావాలా? హిందీ మాత్రం వద్దా? ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. రూపాయి సింబల్ ని కూడా మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవడం ఏమిటని విమర్శించారు. వివేకం, ఆలోచన ఉండొద్దా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.పవన్ వ్యాఖ్యలపై డీఎంకే అధికార ప్రతినిధి సయిద్ హఫీజుల్లా స్పందిస్తూ... పవన్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. వ్యక్తిగతంగా హిందీని కానీ, ఇతర భాషలను కానీ నేర్చుకోవడానికి తాము వ్యతిరేకం కాదని అన్నారు. ఆసక్తి ఉన్నవారి కోసం తమ రాష్ట్రంలో ఇప్పటికే హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రంపై ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో బలవంతంగా హిందీని రుద్దుతోందని... దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మరో నేత ఇళంగోవన్ మాట్లాడుతూ... తమిళులపై హిందీని బలవంతంగా రుద్దుతుండటాన్ని 1938 నుంచే వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించుకున్నామని తెలిపారు. ఆ బిల్లు ఆమోదం పొందే సమయానికి పవన్ ఇంకా పుట్టి ఉండరని చెప్పారు. తమిళ రాజకీయాలపై పవన్ కు అవగాహన ఉండకపోవచ్చని అన్నారు. మరోవైపు పవన్ వ్యాఖ్యలను తమిళనాడు బీజేపీ నేతలు స్వాగతిస్తున్నారు.

## ఒక్కొక్కడి తోడ్కలు తీస్తా.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

మొదటి పేజి తరువాయి



మీకు భార్యా బిడ్డలు లేరా? తల్లి దండ్రులు లేరా? ట్విట్టర్ లో తప్పుడు వ్యాఖ్యలతో పోస్టులు పెడుతున్న వాళ్లను అరెస్ట్ చేస్తే, ఆ అరెస్టులను ఖండిస్తున్నారు... మీ అమ్మనో, మీ భార్యనో, మీ చెల్లినో ఈ రకంగా మాట్లాడితే నువ్వు వింటావా? అని ఆ అరెస్టులను ఖండించే వారిని ప్రశ్నిస్తున్నా. నా భార్యను, నా బిడ్డను మాట్లాడుతుంటే నాకు నొప్పి కలుగుతుంది కానీ... ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పి కలగదా? ఏ సంస్కృతిలో ఉన్నావు నువ్వు? ముఖ్యమంత్రిగా చెబుతున్నా... తోలు తీస్తా ఒక్కొక్కడికీ! బట్టలు విప్పదీసి రోడ్డు మీద తిప్పిస్తా! రాజకీయాల్లో ఉన్నది నేను.. నా గురించి మాట్లాడండి, విమర్శించండి, విశ్లేషించండి... ఇంట్లో ఉన్న ఆడవాళ్లను గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడ్నించి వచ్చింది? ఈ విధంగా తెలంగాణ సంస్కృతిని విషపూరితం చేస్తున్నారు... నోటికొచ్చింది మాట్లాడి వాటిని పోస్టులుగా పెట్టించి పైశాచిక ఆనందం పొందుతున్నారు. వాళ్లు తిట్టిన తిట్లకు అక్కడ నా పేరు తీసేసి మీ పేరు రాసుకోండి... మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో చూస్తా! తెలం గాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అం టే అంత బలహీనుడు అనుకుంటున్నారా? ఇన్నాళ్లు ఓపిక పట్టాను కాబట్టి సరిపోయింది... మీకెంతమంది ఉన్నారో తెలియదు... నాకు చికాకు కలిగిందని తెలిస్తే లక్షలాది మంది పిల్లలు రోడ్డు మీదికి వచ్చి ఒక్కొక్కరిని బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నాను కాబట్టి వారు ఆగుతున్నారు. చట్టాల పట్ల, శాసనాల పట్ల, భారత రాజ్యాంగం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది కాబట్టి సంయమనం పాటిస్తున్నా... అంతే తప్ప మాకు చేతకాక కాదు. చంద్రశేఖర్ రావు గారూ... మీ పిల్లలకు చెప్పు... ఇది మంచిది కాదు... ఇలా ఏదో చేసి మానసికంగా కుంగదీసి, దెబ్బతీసి రాజకీయంగా ప్రయోజనం పొందుదామని అనుకుంటున్నావేమో!... అలా అని కలలు కంటున్నావేమో... ఇక కుదరదు చంద్రశేఖర్ రావ్! హద్దు దాటినా, మాట జారినా దాని ఫలితం అనుభవిస్తారు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.

## కేసీఆర్ వందేళ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి.. బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ ఫైర్

మొదటి పేజి తరువాయి

వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్నారు. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచామని సీఎం చెప్పారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉండదన్నారు. పదేళ్లు పాలించినవారు మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారా అంటూ ప్రశ్నించారు. వాళ్లకు గవర్నర్ పై గౌరవం లేకనే మహిళను అవమానించారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం.. మేం రాజ్యాంగబద్ధంగా వ్యవస్థను గౌరవిస్తామన్నారు.

ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుంటామని.. వారి సూచనలు తీసుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. పదేళ్ల విధ్వంసం, నియంతృత్వాన్ని పారద్రోలి ప్రజలు మార్పును కోరుకున్నారు.. అందుకే ప్రజల ఆశీర్వాదంతో మేం ఇక్కడ ఉన్నామన్నారు. తెలంగాణ ప్రజలు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని.. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసమే గతంలో తెలంగాణలో పోరాటాలు జరిగాయని సీఎం రేవంత్ తెలిపారు. భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవమని ఆయన స్పష్టం చేశారు. రైతులకు రూ.20624 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని.. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసిన ఘనత మాదేనని ముఖ్యమంత్రి అన్నారు.

రైతు భరోసాను పెంచిన ఘనత మాదే..

ఎన్నికలను అడ్డు పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొడితే.. మేం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లో రూ. 7625 కోట్లు రైతు బంధు రైతుల ఖాతాల్లో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడించారు. రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని తెలిపారు. భూమిలేని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని ఆనాటి ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయలేదని.. వరి వేస్తే ఉరే అని మాట్లాడారన్నారు. కానీ మేం ధాన్యం కొనుగోలు చేసి రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కాళేశ్వరం లేకుండానే రైతులు రూ.1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారన్నారు.

అది నిజం కాదా..

రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పోరాటాలు చేశామని చెప్పుకునే వారు ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా అంటూ రేవంత్ ప్రశ్నించారు. మేం అధికారంలోకి రాగానే కేంద్రంను కలిసి నీళ్ల కోసం కొట్లాడామన్నారు. వైఎస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కేసీఆర్ పోతిరెడ్డిపాడు పొక్కను పెద్దది చేస్తుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా .. తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లు కాదా.. ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు పొక్క పెద్దదయ్యేదా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

కమీషన్లకు కక్కుర్తి పడి..

కేసీఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీ ల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి... నీళ్లను శ్రీశైలంకి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు.ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్గొండకు అన్యాయం చేసింది నిజం కాదా అంటూ పేర్కొన్నారు. ఇవాళ జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం మీరు కాదా అంటూ ఆరోపించారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని ఆయన ప్రశ్నించారు. మా ప్రశ్నలకు సంధానం ఇవ్వాల్సి వస్తుందని ఇవాళ సభ నుంచి వెళ్లిపోయారన్నారు. 15 నెలల్లో కేసీఆర్ సభకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారని.. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కేసీఆర్ అంటూ మండిపడ్డారు.

మద్యం ధరలు పెంపు - ఏ బ్రాండ్ ఎంత..!?

ఆ సవాల్ కు కేసీఆర్ సిద్ధమా..

ఎస్ఎల్బీసీ, డిండి పూర్తి చేసి ఉంటే నల్గొండ కష్టాలు తీరేది కదా అంటూ పేర్కొన్నారు. కేసీఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదామన్నారు. లెక్కలతో సహా నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నామన్నారు. మాది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని.. ఈ సవాల్ కు కేసీఆర్ సిద్ధమా అంటూ సీఎం రేవంత్ ఛాలెంజ్ చేశారు. రోజులు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కేసీఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళితే... విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయిందన్నారు. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కేసీఆర్... రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారన్నారు.

కేసీఆర్ వందేళ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి..

కేసీఆర్ వద్ద ఉన్న కుర్చీని నాలుగు కోట్ల మంది గుంజుకుని నన్ను కూర్చోబెట్టారన్న రేవంత్.. చంద్రశేఖరరావు వద్ద తీసుకోవడానికి ఇంకేముందన్నారు. వారి వద్ద ఉన్నది ప్రధాన ప్రతిపక్ష హోదా అని.. ఆ హోదా కేటీఆర్, హరీష్ రావుకు కావాలన్నారు. తప్పుడు మాటలను తనపై ఆపాదిస్తున్నారు.. కేసీఆర్ వందేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతిపక్షంలోనే ఉండాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు: కిషన్ రెడ్డి




హైదరాబాద్ : తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలోకి డబ్ చేసి నిర్మాతలు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తదేమీ కాదని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా హిందీని రుద్దుతోందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, ఎవరి పైనా హిందీని రుద్దే ప్రయత్నం చేయడం లేదని స్పష్టం చేశారు. ఏ భాష కావాలంటే ఆ భాషలో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. భాష పేరుతో దేశాన్ని విభజించడం సరికాదని ఆయన అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రిగా ఏం చేశాడో చెప్పి స్టాలిన్ తమిళ ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. తమిళనాడులో ఆయన ఏమీ చేయలేదని, అందుకే భాష, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీలిమిటేషన్‌తో దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయనేది వట్టి మాటేనని అన్నారు. కిషన్ రెడ్డి రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి కిషన్ రెడ్డి ?నేడు బేగంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని అన్నారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలిపారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మరో పది శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. విమానాశ్రయం తరహాలో రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ. 26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మరో రూ. 12 కోట్ల నిధులతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందిలేకుండా దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు రైల్వే స్టేషన్‌కు రావాల్సి వస్తే ముక్కు మూసుకొని వచ్చేవారమని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రైల్వే స్టేషన్ పేరుతో ఎన్నో మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో అందరూ మహిళలే ఉండేలా చూస్తామని కేంద్ర మంత్రి అన్నారు.

## 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, 14 ఏళ్లు సీఎం - నా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు ప్రజాసేవ

మొదటి పేజి తరువాయి

ఎవరూ చేయని పని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్నారు. వారిని మనం సమాజంలో గౌరవించాలి" అన్నారు. "ప్రజల ఆశీస్సులతో 47 ఏళ్ల క్రితం ఇదే రోజు, ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాను. 41 ఏళు ్ల ఎమ్మెల్యేగా ఉన్నాను. 9 ఏళ్లు సమైక్యాంధ్ర సీఎంగా, మొత్తంగా 14 ఏళ్లకు పైగా సీఎంగా ఉన్నాను. పదేళు ్ల ప్రతిపక్ష నేతగా చేశాను. ప్రజలు నాకు ఇచ్చిన గౌరవం ఇది. నా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, తెలుగువారికి న్యాయం చేయాలనే ఏకైక సంకల్పం నాది" -సీఎం చంద్రబాబు

పది లక్షల కోట్ల అప్పు మిగిల్చారు - సీఎం చంద్రబాబు

రాష్ట్రాన్ని వైసీపీ పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లిందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పాలనతో ముందుకెళ్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో సీఎం ప్రజల్లోకి వస్తే పరదాలు కట్టుకుని వచ్చేవారని విమర్శించారు. విమానంలో వస్తూ .... చెట్లను నరికేవాళ్లని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం.. ప్రజల సమస్యలు వినేందుకే వచ్చామన్నారు. పరిపాలనలో సంస్కరణలు తేవాలన్నదే కూటమి ప్రభుత్వం ఏకైక లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం పది లక్షల కోట్ల అప్పు మిగిల్చి వెళ్లిందన్నారు. అప్పు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. "గత ప్రభుత్వం కనీసం మురికి కాల్వల్లో పూడిక కూడా తీయించలేదు. వైఎస్ జగన్ 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రాగానే పేదల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. దివ్యాంగులకు పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాం. చరిత్రలో తొలిసారిగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం అమలుచేస్తున్నాం. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు కృషిచేస్తున్నాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

తేల్చి చెప్పిన చంద్రబాబు - ఆట మొదలు..!!

ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చేసారు. పార్టీ నేతలకు టార్గెట్ ఫిక్స్ చేసారు. పొత్తులు అవసరం ఏంటో వివరించారు. మూడు పార్టీల నేతలు సమన్వయంతో కలిసి పని చేయాల్సిందేనని స్పష్టం చేసారు. గత అయిదేళ్లు కాలంలో పార్టీ కేడర్ ఎంతో నష్టపోయిందని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. మహిళలకు పార్లమెంట్.. అసెంబ్లీలో సీట్లు పెరగబో తున్నాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే పని చేయాలని చంద్రబాబు నిర్దేశించారు.

మిషన్ 2029

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ప్రతి టీడీపీ కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని స్పష్టం చేసారు. గడిచిన అయిదేళ్లు కాలంలో కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పు డూ అధైర్య పడలేదన్నారు. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నామని.. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నామని చెప్పారు. ఏపీ కోసమే కలిసి వెళ్లాలనే నిర్ణ చి ముందుకు వెళ్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి పదవి అంటే అనుభవించడం కాదన్నారు. తాను సమస్యలతో పోరాటం చేయాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు.

పొత్తులు కొనసాగాలి

రాష్ట్రంలో తొమ్మిది నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదున్నారు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని .. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదన్నారు.కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నట్లు చెప్పుకొచ్చారు. అనుభవం పార్టీకి అవసరం, పరిగెత్తే యువ రక్తం కూడా అవసరమని చెప్పారు. ఎక్కడైనా కార్యక ల ట్రాక్ బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే చర్య తీసుకునే బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేల దేనని చంద్రబాబు పేర్కొన్నారు. ఈసారి మహానాడు కడపలో పెడుతున్నామని .. టీడీపీ ఆవిర్భావం తరువాత తొలి సారి కడపలో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పార్టీని గెలిపించేదీ .. నడిపించేదీ బలహీన వర్గాలనేనని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

పెరగనున్న సీట్లు

ఎప్పటికప్పుడు పని తీరు మెరుగు పర్చుకొనేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. మైండ్‌లో ఎప్పుడూ 2029 ఎన్నికలను గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు స్పష్టం చేసారు. మహిళలకు త్వరలో 1/3 రిజర్వేషన్స్ అసెంబ్లీ, పార్లమెంటులో వస్తున్నాయని చెప్పారు. హామీల అమలుకు ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తున్నామన్నారు. తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎమ్మెల్యేల పైన ఉందని పేర్కొన్నారు. నిరంతరం నేతలు పార్టీ కార్యలయాలకు వెళ్లాలని.. కార్యకర్తలతో సమావేశం కావాలని చంద్రబాబు నిర్దేశించారు.

## ఏపీ సర్కార్ ఆసక్తికర నిర్ణయం... ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవార్డులు!

అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఎంపీలు, ఎమ్మెల్యేలను మరింత చేరువ చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎవరైతే ప్రజా సమస్యలు తెలుసుకుని వారి కోసం అసెంబ్లీలో, పార్లమెంట్‌లో పోరాటం చేస్తారో వారికి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీలకు అతీతంగా ఈ అవార్డుల ప్రదానం ఉంటుందని తెలిపింది. ఏ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అయినా సరే ప్రజల వద్దకు వెళ్లాలని కోరింది. ఇలా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజలకు మరింత దగ్గరవుతారని, ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్‌కు వినిపిస్తారని భావిస్తోంది. ఇక ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పితే 'ఉత్తమ లెజిస్లేచర్', అదే పార్లమెంట్లో అయితే 'ఉత్తమ పార్లమెంటేరియన్' తరహాలో అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సభలో సభ్యుల పనితీరు, వారి ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని అవార్డు అందజేయనుందని తెలుస్తోంది. కాగా, విజేతల ఎంపిక కోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఎంపిక చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు అవార్డులు అందిస్తారని సమాచారం.

## హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు: పవన్ కళ్యాణ్

మొదటి పేజి తరువాయి

"జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయితీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారు: సీఎం చంద్రబాబు



అమరావతి : పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఇవాళ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ఐదేళ్ల పాలనలో కనీసం మురికి కాలువల్లో పూడిక కూడా తీయించలేదని విమర్శించారు. 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను జగన్ వారసత్వంగా ఇచ్చి వెళ్లారని ఎద్దేవా చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తన జీవితాశయం అని స్పష్టం చేశారు. ప్రజల ఆహార అలవాట్లు మారడంతో వ్యాధులు పెరిగాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని రకాల జబ్బులకు ఖరీదైన చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇలాంటివన్నీ దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 పేరుతో స్పష్టమైన విధానం తీసుకువచ్చామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఏపీ అన్ని విధాలా విధ్వంసానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి వెళ్లిందని, ఇప్పుడా అప్పులు తీర్చడంతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని తెలిపారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 16-మార్చి-2025

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ స్థానిక ఎంపీటీసీ



ఎటపాక ( జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొని అధికారులు మరియు స్కూల్ పిల్లలతో కలిసి మానవహారం లా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర గురించి ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్లాస్టిక్ కవర్ వాడకు - ప్రాణాలు తీయకు ప్లాస్టిక్ కవర్ వద్దు - కాటన్ సంచి ముద్దు, ప్లాస్టిక్ నిషేధిద్దాం - ప్రపంచాన్ని సంరక్షిద్దాం, చెత్త ఉంటే పెంట - తీసేస్తే పంట, రోడ్లపై చెత్త వేయకు - పర్యావరణాన్ని పాడు చేయకు, వంటి నినాదాలతో పురుషోత్తపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామపంచాయతీ ఆఫీస్, అంగన్వాడీ పరిసర ప్రాంతాలు పురుషోత్తపట్నంలోని ఎంపీపీ స్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ,, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, స్కూల్ మాస్టర్ బద్ది ప్రసాద్, వెంకటరమణ, మరియు అంగన్వాడి ఆశా, వెలుగు, హెల్త్ డిపార్ట్మెంట్ల మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## శ్రీ సిద్దేశ్వర మెడికల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె కంటి వైద్య శిబిరం

గుడిబండ ( జనం రిపోర్టర్ ): సోమవారం మండల కేంద్రంలో ఆర్ టి సి బస్టాండ్ నందు 17వ తేదీన శ్రీ సిద్దేశ్వర మెడికల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం ఉచితంగా జి ఆర్ బి ఎస్, బి పి,ఇ సి జి, 2డిఏకో గుండె దడ,గుండెనొప్పి ఛాతినొప్పి,ఆయాసం, కళ్ళు తిరగడం,గుండెల్లో మంట కలగటం, ఛాతిలో బరువు ఉండటం,నిద్రలో లేచి కూర్చోవడం,కాళ్లు వాపు రావడం,చెమటలు పట్టడం వంటి వి ఉచితంగా చేయబడును కావున గుడిబండ మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లోకేష్ తెలిపారు.గమనిక ఈ వైద్య శిబిరంలో పాల్గొనేవారు తప్పక మాస్ ధరించాలని కోరారు

## స్వచ్ఛ పొన్నూరుకు అందరూ సహకరించాలి.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని జనసేన నేత వడ్రాణం మార్కండేయ బాబు జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో పాటు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం పర్యావరణాన్ని కాపాడదాం "అని నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ సెంటర్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. స్వచ్ఛ పొన్నూరుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల పట్టణ ప్రజల కు పిలుపునిచ్చారు. పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారకాలను ప్రతి ఒక్కరు నిషేధించాలని పర్యావరణం పరిరక్షించేందుకు నారా సంచులు, ఉన్నితో తయారుచేసిన వస్తువులను వినియోగించుకోవాలి సూచించారు. పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు అందించిన గుడ్డ సంచులను కార్యక్రమములో ఆయన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తో కలిసి పంపిణీ చేశారు.

## మహిళ ప్రొఫెసర్, ఉరి వేసుకుని ఆత్మహత్య



బుక్కరాయసముద్రం మండలం ( జనం రిపోర్టర్ ): జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో పని చేస్తున్న యోజిత సహూ(28)అనే మహిళ ప్రొఫెసర్ ఉరి వేసుకొని ఆత్మహత్యమండల కేంద్రంలో ఒక ఇంటిలో అద్దెకు ఉన్న మహిళాఛత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ కి చెందిన మహిళగా గుర్తించిన పోలీసులుసంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్న పోలీసులుపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## ప్లాస్టిక్ వాడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు



నార్పల / జనం న్యూస్: నార్పల మండల కేంద్రంలో గల మేజర్ పంచాయతీ కార్యాలయము నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకముపై అవగాహన ర్యాలీ మేజర్ పంచాయతీ సర్పంచ్ మన్నీల సుప్రియ, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఈ ఓ ఆర్ డి శైలజా రాణి ఆధ్వర్యంలో జరిగినది. ఈ ర్యాలీని మేజర్ పంచాయతీ కార్యాలయము నుండి గాంధీ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో నాలుగవ సత్య సచివాలయ కార్యదర్శి చరణ్ ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే అనర్థాలను గ్రామ ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం గాంధీ సర్కిల్ లో ఈఓఆర్డి శైలజా రాణి ర్యాలీకి హాజరైన ఉద్యోగులతోనూ, పంచాయతీ కార్యాలయ సిబ్బందితోను ప్లాస్టిక్ వాడకం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం షాపుల దగ్గరకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, ఒకవేళ వాడితే పంచాయతీ వారు జరిమానా విధిస్తారని షాపు యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల కార్యదర్శులు, పంచాయితీ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల ఉద్యోగులు, వెలుగు సిబ్బంది దుమ్మా కొట్టడం గమనార్హం.

## ఆర్టీసీ డిపోలో స్వచ్ఛభారత్ కార్యక్రమం..




పొన్నూరు మార్చి 15. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు ఆర్టీసీ డిపోలో శనివారం డిపో మేనేజర్ టి.అజిత కుమారి ఆధ్వర్యంలో స్వర్ణఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది.కార్యక్రమము లో భాగముగా "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపుదాం పర్యావణాన్నీ " కాపాడుదా%శీ% "నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్ అజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారంలో జరుపుకొను స్వర్ణఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై సిబ్బందికి వివరించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ సంచులు వాడుట వలన జరుగునష్టాలను తెలియజేయుచూ తమ పరిసరాలను ప్రతి రోజు శుభ్ర పరుచుకోవాలని, ప్రయాణీకులకు పరిశుభ్రత గల బస్సును అందించి సురక్షితమైన ప్రయాణం అందించాలని తెలియజేసినారు. గేట్ మీటింగ్ లో పాల్గొన్న 47 మంది సిబ్బందిచే స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## ఆత్మకూరు ఇందిరా నగర్ లో సమస్యలపై సిపిఎం సర్వే



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్. రాజు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సర్వేలో భాగంగా శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఇందిరానగర్ లో సమస్యలపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాజు ఇంటింటికి తిరిగి కాలనీలో నెలకొన్న సమస్యలపై సర్వే చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## స్వచ్ఛ,స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా,,



నార్పల ( జనం రిపోర్టర్ ): శనివారం మండల పరిధిలోని సిద్ధ రాచర్ల పంచాయతీలలో సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప మరియు సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు స్వచ్ఛ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయులు మరియు పిల్లలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశం నందు సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు ప్లాస్టిక్ కవర్లలోని ఆహార పదార్థాలు తినకూడదని అదే విధంగా ప్లాస్టిక్ బాటిల్లో నీరు తాగకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి బట్టలతో తయారుచేసిన బ్యాగులను వాడాలని తెలిపారు ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు, గ్రామంలోని అంగళ్ళ వద్దకు వెళ్లి ప్లాస్టిక్ నష్టాలపై అవగాహన కల్పించారు తరువాత సూచనలు తెలిపే లకార్డులను అంగడి దగ్గర ప్రదేశాల్లో అతికించడమైనది అందరి సహకారంతో త్వరలోనే సిద్ధ రాచర్ల గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ప్లాస్టిక్ నిషేధము పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుళ్లాయప్ప ఉపాధ్యాయులు, గోపాల్ నాయుడు. శ్రీధర్ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది హరి కుమార్ రెడ్డి.కిష్టప్ప శివయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ఉపాధి పని హామీ బకాయిలు ఎప్పుడు ఇస్తారు సారూ...



పుట్లూరు / జనం న్యూస్: పుట్లూరు మండలం లోని తక్కల్లపల్లి గ్రామం నందు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం() ఆధ్వర్యంలో ఉపాధి పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ పెద్దయ్య.ఆరు వారాలుగా కూలీలు పనిచేసినా ఒక్క రూపాయి కూడా కూలి డబ్బులు రాలేదని కూలీలు తమతో చెప్పారని పెద్దయ్య తెలిపారు. భూమి గట్టిగా వుండడంతో ఫారం పండు పనులను చేయలేకున్నామని, అలాగే తమకు రోజుకు వేతనం 300 పడే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ఫారం పండు పనులు చేయాలంటే వారానికి రెండు సార్లు భూమిని నీటితో తడపాల్సి వస్తుందని, భూమిని తడపాలంటే వంద రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. చేసిన పనికి సకాలంలో కూలి డబ్బులు ఇవ్వకపోతే వారు ఎలా బ్రతుకుతారో అనే విషయాన్ని ప్రభుత్వాలు ఆలోచించడం లేదని విమర్శించారు. ఆరు వారాలకు పైగా కూలి డబ్బులు ఇవ్వకపోతే కూలీలే పనులను వదిలేసుకుంటారని ప్రభుత్వం భావిస్తుందా అనే అనుమానం తమకు వస్తుందని తెలిపారు. ఊరికి దూరంగా గట్టి నెలల్లో పనులు పెట్టడం వల్ల కూలీల్లో సగం మంది కూడా పనులకు వెళ్లడం లేదు ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని జ్యోష్యం చెప్పారు. పనిచేసిన కూలీలకు ఏ రోజు పనిని ఆ రోజు రికార్డు చేయకపోవడం, వారం రోజులు పని చేసిన తర్వాత కూడా తాము ఎంత పని చేసాము, ఎంత కూలి వస్తుందో చెప్పే అధికారి లేకపోవడం దారుణమని, కూలీలకు పేస్లిప్ ఇవ్వాలని, పే స్లిప్పులు అమలు చేయకపోవడం, పనికి హాజరైన కూలీల మస్టర్ని కూలీలకు అందుబాటులో పారదర్శకంగా ఉంచకపోవడంతో ఉపాధి హామీ పనిలో లక్షల రూపాయల అవినీతి జరుగుతోందన్నారు. గతంలో వికలాంగ కూలీలకు గ్రామానికి దగ్గరలో పని పెట్టేవారు అలాగే కూలీలకు ఆటో చార్జి కింద 50 రూపాయలు, మజ్జిగ, మంచినీటి వసతి కల్పించేవారని,ఇప్పుడు అలాంటి సౌకర్యం అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనం చేసేందుకు బడ్జెట్లో నిధులు కోత పెట్టడమే కాకుండా గతంలో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను కూడా రద్దు చేసిందని తెలిపారు. పేదల గురించి పేదరిక నిర్మూలన గురించి మాట్లాడే రాష్ట్ర పాలకులు కేంద్రం అనుసరిస్తున్న ఉపాధి హామీ కూలీల వ్యతిరేక విధానాలను ప్రశ్నించడం కానీ నివారించడం కానీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితుల్లో కూలీలు ఐక్యం కావడం ద్వారానే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోగలమని,సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలందరికీ పనిముట్లు గడ్డపార, గుణపం, గంప, టేపు గ్రూపుల వారీగా ఇవ్వాలని, మేట్లకు పారితోషకం పెంచాలని, కూలీలకు వడదెబ్బకు గురి కాకుండా ఉండే విధంగా పనులు చేసే చోట్ల టెంట్లు ఏర్పాటు చేయాలని, అలాగే మజ్జిగ, మంచినీళ్లు, కూలీల ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, తక్కళ్లపల్లి గ్రామ సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శి. బాలు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఆశా వర్కర్ కు తీవ్ర గాయాలు.



సింగనమల ( జనం రిపోర్టర్ ): వ్యాక్సిన్ సెంటర్ ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి.ఆశా వర్కర్లు డిమాండ్.మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ పద్మావతి శనివారం సలకం చెరువు నుండి సింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా చిన్నమట్లగొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుండి కిందికి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి సింగనమల సి హెచ్ సి తీసుకు రావడంతో వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కొరకు జిల్లా కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ వ్యాక్సిన్ తీసుకువచ్చే యం పి ఎచ్ ఓ మేల్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ప్రతిసారి సలకం చెరువుకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకురావడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి అందరికీ అనుకూలంగా మండల కేంద్రంలోని సి ఎచ్ సి లో వ్యాక్సిన్ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## పాలమూరు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులు చేయడం సంతోషంగా ఉంది పాలమూరు ఎంపీ డీకే అరుణ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): ఎంపీ ల్యాడ్స్ నిధులతో అమరచింతలో అభివృద్ధి పనులను చేపట్టడం సంతోషంగా ఉందని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎంపీ అమరచింత పట్టణంలోని ఎంపీ ల్యాండ్స్ నిధుల ద్వారా పట్టణంలోని బీసీ కాలనీలో ఏడవ వార్డులో ఏర్పాటుచేసిన ఎల్ఈడి లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు డాక్టర్ లావణ్య అంజి అధ్యక్షత వహించగా, వార్డు కౌన్సిలర్ ఉషా సురేష్ ఎంపీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి పనులు మొదటగా కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పించి అభివృద్ధి పనుల చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అమరచింత మండల అభివృద్ధి కి బిజెపి అధ్యక్షురాలు లావణ్య వినతి మేరకు తన సయాసక్తుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, నారాయణపేట జిల్లా అధ్యక్షుల సత్య యాదవ్ ను ఘనంగా ఎంపీ అరుణ సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య నేతలు రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మాకాంత్ రెడ్డి, బీసీ మోర్చా శంకరుల రవికుర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కురువ హరీష్,సీనియర్ నాయకులు మంగలి వెంకటేష్, నరాల నారాయణ, మేర్వ రాజు, క్యామ భాస్కర్ జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్, మంగలి జగనాథం,రామ్మూర్తి, కుమ్మరి శ్రీను, ఒగ్గు పాండు, రామలింగం సాంబార్ సత్తి, మొదలగు నాయకులు పాల్గొన్నారు.





### పాలమూరు ఎంపీ అరుణకు వినతుల వెల్లువ

అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు వచ్చిన పాలమూరు ఎంపీ డీకే అరుణకు వినతుల వెల్లువ కొనసాగింది. అయ్యప్ప స్వామి దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయమని అయ్యప్ప స్వాములు మేడ కృష్ణయ్య కామ భాస్కర్ తో పాటు మరికొంతమంది ఎంపీ అరుణకు విజ్ఞప్తి చేశారు. అమరచింత పట్టణంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆ సంఘం అధ్యక్షులు మాల రామ్మూర్తి నాయకులు వినోద్ తో పాటు పలువురు ఎంపీకి వినతిపత్రం అందించారు. పార్లమెంటులో వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపాలని ప్రసంగించిన ఎంపీ అరుణను మండల వాల్మీకి సంఘం నాయకులు ఆంజనేయులు తో పాటు పలువురు వాల్మీకులు ఆమెకు శాలువా పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రూప్ 4 గ్రూప్ త్రీ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఏబీవీపీ మాజీ కార్యకర్త కృష్ణమూర్తిని ఎంపీ అరుణ శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు.

## నేడు ఆత్మకూరులో పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పర్యటన



ఆత్మకూరు మునిసిపాలిటీ ే( జనం రిపోర్టర్ ): ంంద్రంలో నేడు పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పర్యటిస్తారని పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్నింగ్ వాక్ లో ఆయన ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటారని అన్నారు. ప్రజలు తమకున్న సమస్యలను రాచాలకు తెలుపాలని మల్లేష్ గౌడ్ సూచించారు.

## చేవెళ్ల ఎంపీపీ ఎస్ తంగడపల్లి పాఠశాలలో కృత్రిమ మేధోసంపత్తి లాంచ్



రంగారెడ్డి జిల్లా ( జనం రిపోర్టర్ ): ఎంపీపీ ఎస్ తంగడపల్లి పాఠశాలలో కృత్రిమ మేధోసంపత్తి ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా చేవెళ్ల మండల విద్యాధికారి శ్రీపురం దాస్ హాజరయ్యారు. అలాగే గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపురం దాస్ మాట్లాడుతూ, ఎంపీపీ ఎస్ తంగడపల్లి పాఠశాల రంగారెడ్డి జిల్లాలో ఓ మంచి గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. కృత్రిమ మేధోసంపత్తి ఆధారిత విద్యావిధానం ద్వారా విద్యార్థుల్లో కంప్యూటర్ నాలెడ్జి పెరిగి, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే అవకాశాలు విస్తరించనున్నాయని తెలియజేశారు. చేవెళ్ల మండల పీఆర్టీయూ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దయానందం, రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఆధునిక విద్యా పద్ధతులను ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు కొత్తదనం నేర్పే ఈ కార్యక్రమం ద్వారా వారికి మెరుగైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కృత్రిమ మేధోసంపత్తిపై అవగాహన పెంచుకున్నారు



# గాలి కుంటు వ్యాధి నివారణ టీకా



నార్పల, ( జనం రిపోర్టర్ ) : మరియు బ్రూసెల్ల వ్యాధి నివారణ టీకా కార్యక్రమములో భాగంగా నేడు నార్పల మండలం మద్దలపల్లి గ్రామానికి అనంతపురం ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి గారు ఆకస్మిక తనిఖీ చేసి టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. గాలికుంటు వ్యాధికి మరియు బ్రూసెల్ల వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని ఆ నివారణ టీకాతో మాత్రమే సాధ్యమని డిడి రమేష్ రెడ్డి గారు తెలిపారు. టీకా వెయ్యడం వలన పాలు తగ్గడం జరుగుతుందని అపోహతో చాలామంది రైతులు ఈ టీకాలు దూరంగా ఉంటున్నారని, అటువంటి అపోహలను వీడి టీకాలు వేయించుకొని పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని తెలిపారు . ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మరియు బ్రూసెల్ల వ్యాధి నివారణ టీకాలు ఈ నెల ఒకటో తారీకు నుండి 29వ తారీకు వరకు జరుగును అని, ఎవరైనా రైతు తమ పశువులు ఎక్కడికైనా వెళ్లి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోని ఎడల మరల తెలిపిన వారికి కూడా టీకా వేయబడునని, ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగపరచుకోవాలని డిడి రమేష్ రెడ్డి గారు రైతులకు సూచించారు. అలాగే సంవత్సరం లోపల ఉండే దూడలకు గాలికుంటు వ్యాధి బూస్టర్ టీకా కూడా వచ్చే నెల ఏప్రిల్ 30 వరకు కూడా వేస్తామని తెలిపారు.కార్యక్రమం లో నార్పల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద రాజు మరియు చంద్రకళ, లు అరుణ జ్యోతి, సురేష్,సంధ్య, రమణి,గోపాలమిత్రలు కాటమయ్య, శివ ప్రసాద్ , జయరాం లు పాల్గొన్నారు.

# పెంబర్తి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించిన పింగిలి. వెంకట్రాంనరసింహారెడ్డి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): హసన్ పర్తి మండలంలోని గ్రామం పెంబర్తిలో ఈరోజు సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంనరసింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పెంబర్తి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, భీమారం కార్పొరేటర్ జక్కుల.శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ సర్పంచులు జోరుక పూల, శ్రీరామ్, శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సునీల్,రాజు గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ మండల మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ స్వాతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ,తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల ఫిర్యాదులకు వాట్సాప్ నంబర్



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : గ దారులకు మరింత మేలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం క్రొత్తగా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసే వెసులబాటు కల్పించిందని పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సివి మోహన్ రావు తెలిపారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా శనివారం వినియోగదారుల ఫిర్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు రోజు టీ దగ్గర నుండి కొనుగోలు చేసే కోట్లాది రూపాయల ఆధునిక అపార్ట్మెంట్ వరకు ఎక్కడో ఒక్క చోట తప్పనిసరిగా మోసపోతూనే ఉంటారని చెప్పారు. వినియోగదారుల అమాయకత్వం, అది నమ్మకం, మోసగాళ్లకు అవకాశం కల్పిస్తున్నదని తెలిపారు. వినియోగదారులు మోసపోకుండా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం1986లో రక్షణ చట్టం తీసుకువచ్చిందన్నారు. 2019లో ఆ చట్టానికి సవరణలు చేసి, వినియోగదారునికి మరింత రక్షణ కల్పించిందని వివరించారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలన్నారు. వస్తువులో నాణ్యత లేకపోతే, ఆ బిల్లు ఆధారంగానే, కన్స్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు. వస్తువు కొనుగోలులో మోసపోయిన వినియోగదారులు ఇప్పటివరకు కన్జ్యూమర్ ఫోరంనే ఫిర్యాదులు చేస్తుండగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వినియోగదారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో వాట్సాప్ నంబర్ ను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. 8800001915 నెంబర్ కు వాట్స్అప్ ద్వారా హాయ్ అని టైప్ చేసి పంపిస్తే, అటువైపు నుంచి వచ్చిన సూచనల ప్రకారం వినియోగదారుని వివరాలను పొందుపరచడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ వివరాలన్నీ జాతీయ వినియోదారుల కమిషన్ యొక్క హెల్ప్ లైన్ లో నమోదు అవుతాయని చెప్పారు. అక్కడి నుండి సంబందిత జిల్లా వినియోగదారుల కమిషన్ కు ఫిర్యాదులు పంపుతారని తెలిపారు. కేసు పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు, అవసరమైన సలహాలు సూచనలు వాట్సాప్ ద్వారా వినియోగాదా రునికి పంపుతారని చెప్పారు. అలాగే 1915 నెంబర్ కు కూడా ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చుని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ నంబర్ ద్వారా వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఫిర్యాదులు చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి




వనపర్తి జిల్లా ప్రతిని ధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న రాష్ట్ర బడ్జెట్ లోలి సంవత్సరానికి 2 లక్షలఉద్యోగాలభర్తికి,నిరుద్యోగ భృతికి,యూత్ డిక్లరేషన్ హామీల అమలుకు,విద్య, వైద్య, క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయించాలని వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎత్తం మహేష్ ఎండి కుతుబ్ లు డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువత ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమీల్లో భాగంగా బడ్జెట్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా. పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాల కల్పనకు నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 5000 చొప్పున ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఇంఛార్జ్ రమేష్. నాయకులు ఎత్తం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు

రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : వ్యవసాయ యంత్ర పరికరాలు 50 శాతం సబ్సిడీతో అందజేయనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు విజయబాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న యంత్ర పరికరాలను రైతు సోదరులు ఉపయోగించుకోవాలన్నారు. మండలానికి 20 తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు , విత్తన ఎద గొర్రులు, 9 చెక్కల మరియు 11 చక్కల గోర్రులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన రైతు సోదరులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ద్వారా యంత్రాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సేవలో ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త న్యాయమూర్తి పి.రజని దంపతులు



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : శనివారము ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త న్యాయమూర్తి పి.రజని దంపతులు దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోఛ్చారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో న్యాయమూర్తి పి.రజని దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము న్యాయమూర్తి పి.రజని దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటము, ప్రసాదములను ఆలయ ఉపకమీషనరు శ్రీ గోగినేని లీలాకుమార్ అందజేసినారు. గోగినేని లీలాకుమార్)ఉపకమీషనరుమరియు కార్యనిర్వహణాధికారి.

# మాన్య శ్రీ కాన్షిరాం 91వ జయంతి వేడుకలు :::



( జనం రిపోర్టర్ ) : బహుజన సమాజ్ పార్టీ , విజయనగరం జిల్లా, పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వ్యవస్థపక అధ్యక్షులు మాన్య శ్రీ కాన్షీరాం గారి 91 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో విజయనగరం అసెంబ్లీ ఇన్ ఛార్జ్ సోము. రాంబాబు, మాట్లాడుతూ బహుజన యుద్ధ వీరుడు , దేశంలో బీసీల సమగ్ర అభివృద్ధికి బీపీ మండల్ సిఫారసు అమలు చేయాలని 1990 లో 48 రోజులపాటు ప్రతిరోజు పదివేల మందితో పార్లమెంటు దగ్గర పోరాడిన వీరుడు మన్యశ్రీ కాన్షీరామ్ గారి 91వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు, కొనసాగిద్దాం మన్యశ్రీ కాన్సిరాం గారి ఆలోచన విధానాన్ని అనుసరించి బహుజన సమాజ్ పార్టీ నీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 85% ఉన్న బహుజనులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఉత్తర ప్రదేశ్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో కూడా అగ్రకులాల పార్టీ లను గద్దెదించి బహుజన సమాజ్ పార్టీ నీ అధికారంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విజయనగరం జిల్లా, అధ్యక్షులు కోమ్ము.సోములు, జిల్లా ఇంచార్జ్ అర్జీ.శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు అధ్యక్షులు కారు. గౌరీ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎస్. శివ, విజయనగరం జిల్లా ట్రెజరర్ బోని రాంబాబు, విజయనగరం నియోజకవర్గం అధ్యక్షులు అర్జీ.పైడిరాజు, ప్రధాన కార్యదర్శి తలే అప్పారావు బీఎస్పీ నాయకులు ,యమ్.ప్రకాశరావు , బిఎస్పి నాయకులు పోడుగు.శంకరావు, బీఎస్పీ నాయకులు, బి.అప్పారావు, బీఎస్పీ నాయకులు, , స్వర్ణపుడి రాజు, జిల్లా బీఎస్పీ నాయకులు మరియు కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు,

# అందరికీ ఇళ్ళు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : అందరికీ ఇల్లు పథకాన్ని పేద మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు కోరారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా 2029 నాటికి అందరికి ఇళ్ళు అనే లక్ష్య సాధన లో భాగంగా వచ్చే జూన్ నాటికి పేదలకు 3.00 లక్షల గృహాలను నిర్మించి ఇవ్వాలని నిర్దేశించినట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో పి ఎం ఏ వై అర్బన్ మరియు పి ఎం ఏ వై గ్రామీణ 1.0 పథకంలో మంజూరై ఇంక నువ్వు పూర్తిగా కాకుండా వివిధ దశలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ పివిటిసి గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. పట్టణ మరియు గ్రామీణ గృహ నిర్మాణ పథకమునకు గత ప్రభుత్వం రూ. 1,80,000 లను యూనిట్ విలువగా గా ఇవ్వడమైనదని చెప్పారు 10.12.2024 నాటికి అసంపూర్తిగా ఉన్న ఎస్సీ గృహ నిర్మాణ లబ్దిదారులకు లకు రూ. 50000, బిసి గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.50000, ఎస్టి గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.75000 ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. మధ్యంతరంగా ఆగిపోయిన తమ ఇళ్ళను త్వరితగతిన పూర్తిచేసుకోనుటకు ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు ఆర్థిక సహాయముతో దశల వారీ నిర్మాణాలు చేసుకొని పూర్తి చేసుకోవాలని కోరారు.

# పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు లడ్డు ప్రసాదముల నిల్వకు 30 స్టీల్ ట్రేలు బహుకరణ



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు మాచర్లకు చెందిన మాదాసు చిన్న సాంబశివరావు ధంఎం సుబ్బలక్ష్మీ దంపతులు వారి పెద్ద కుమారుడు శివక్రిష్ట ధర్మపత్ని దేవిక, చిన్నకుమారుడు ప్రేమ్‌శంకర్, మనవళ్ళు అక్షయ్, వేదాంశ్ కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థాన ప్రసాద పోటు నందు లడ్డు ప్రసాదముల తయారీ అనంతరము నిల్వ చేయుటకు రూ.2,25,000/-లు విలువ కలిగిన 30 స్టీల్ ట్రేలను శనివారము ఉదయం ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ గారికి కార్యాలయము నందు అందజేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారములు అందిచవలసినదిగా ఆలయ ఉపకమీషనరు భక్తులకు విజ్ఞప్తి చేసినారు. గోగినేని లీలాకుమార్ఉపకమీషనరుమరియు కార్యనిర్వహణాధికారి.

# చేవెళ్లలో నూతన షాపును ప్రారంభించిన చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జి భీమ్ భరత్



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : చేవెళ్లలో అత్తెలి రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ శ్రీనివాస మొబైల్స్ శావోమి ఎమ్ఐ ను ప్రారంభించిన చేవెళ్ల కాంగ్రెస్



ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి కమ్మెట కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# ఆత్మకూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన పాలమూరు ఎంపీడీకే అరుణ




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పాలమూరు ఎంపీ డీకే అరుణ శనివారం ప్రారంభించారు. తిప్పడంపల్లి గ్రామంలో ఎంపీ నిధుల నుంచి నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, శంకర్ వల్ల రవికుమార్, నారాయనపేట్ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కంబాలపురం రాము, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, తాలూకా కన్వీనర్ కర్ణ స్వామి కో కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు, మండల నాయకులు తమ్మలి విజయ్, వల్లభ దాస్ అనిల్ గౌడ్, ఎల్లన్న, అశోక్ నంద,తిమ్మప్ప, మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు సీనియర్ నాయకులు, గ్రామ బూత్ అధ్యక్షులు మహేష్, రాజు, రాజు యాదవ్, గ్రామ బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ



అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయినా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలను అమలు చేసి ఎంపీ నిధుల నుంచి సిసి రోడ్లు, ఐమాక్స్ లైట్లు, డ్రైనేజీలు, బీసీ కమిటీ హాలకు,నిధులు మంజూరు చేశామని రాబోయే కాలంలో స్థానిక ఎలక్షన్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని సూచించడం జరిగింది.మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికీ 50 లక్షలకు పైగా అభివృద్ధి పనులకు ఎంపీ ప్రత్యేక నిధులను నుంచి మంజూరు చేశారని రాబోయే కాలంలో మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామ భూత్ అధ్యక్షులను సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. తరువాత బాలకృష్ణపూర్ గ్రామంలో పర్యటించి బీసీ కమిటీ హాల్ భూమి పూజ కార్యక్రమం, నిర్వహించి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణకు సీనియర్ నాయకులు మేడపల్లి మాసన్న బూత్ అధ్యక్షులు ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి గోపన్నపేట గ్రామంలో బిజెపి కట్ట ఆవిష్కరణ చేయగా గోపన్ పేట గ్రామంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి 50 మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో గోపన్ పేట బూత్ అధ్యక్షులు నాగరాజు, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మేయర్ మనోహర్ రాజీనామా.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు మేయర్, నేత కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనను ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్బుక్ పాలన నడుస్తోందని విమర్శించారు. మేయరు కు ఉండాల్సిన ప్రొటోకాల్ తీసేశారని మండిపడ్డారు. స్టాండింగ్ కమిటీ సమావేశంపై సమాచారం ఇవ్వలేదని, ఇలా అవమానం ఎప్పుడూ జరగలేదన్నారు. 2021లో మేయర్ గా ఎన్నికైన మనోహర్, ఏడాది పదవీకాలం ఉండగానే రాజీనామా చేశారు.

## మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



మెట్‌పల్లి, మార్చి 15 జనం రిపోర్టర్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ప్రాథమిక పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గర్ల్స్ హైస్కూల్లో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు మూడు రోజుల క్రితం పంపిణీ చేయడం జరిగిందని, ఈరోజు ఇక్కడ చేయడం జరిగిందని ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు లైన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఇవే కాకుండా లైన్స్ క్లబ్ ఎండాకాలం, వానకాలం, చలికాలంలో చెద్దర్లు, వర్షపు గొడుగులు పంపిణీ, కార్యక్రమం కంటి శిబిరాలు గుండె సంబంధించిన చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే పేదల సేవల్లో లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, మహాజన శివకుమార్, కటకం రాకేష్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, మర్రి భాస్కర్, వేల్మల శ్రీనివాసరావు, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, హెచ్‌ఎం కె నారాయణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ. సర్పంచ్ రమణి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, మార్చి 15 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ఇంచార్జ్ ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన పాఠశాల పదవతరగతి విద్యార్థిని విద్యార్థులకు రాజవొమ్మంగి సర్పంచ్ రమణి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు సొంత నిధులతో పెన్నులు,పేడ్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,పాఠశాలకు,ఉపాధ్యాయులకు కన్న తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,పాపాని బద్రి, ముప్పన మోహన్ కుమార్, కేశవ్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అలాగే మండలంలోని బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్ఠశాలల్లో పదవతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణతతో పాస్ అవ్వాలని ఆకాంక్షిస్తూ 6,7,8,9 తరగతి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఘనంగా వారికి వీడ్కోలు పలికారు ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు పరీక్షలు కొరకు ప్లాంక్ద అందచేశారు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు బొడారపు కృష్ణ,సతీష్ లు పెన్నులు స్కేల్స్ లాంటి పరీక్ష సామాగ్రిని అందచేశారు.ఈ కార్యక్రమంలో విజయబాబు,వరప్రసాద్,ధర్మరాజు,పాపారావు,బాలరాజు,రాజుబాబు,సత్యనారాయణ,శివ.గంగన్నాదొర,వార్డెన్ విశ్వనాథరెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు

## సేవే పరమోధర్మః: దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'మేము సైతం' భోజన కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : పొదిలి: సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నిజమైన మార్పును తీసుకురావచ్చనే నమ్మకంతో, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తరపున 'మేము సైతం' కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోజన పంపిణీ చేపట్టి, అవసరమైన వారికి పేగు నింపే పని చేస్తున్నారు.నిస్వార్థ సేవలో ముందుండే వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులుఈ సంకల్పాన్ని చూసి పొదిలి శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు ప్రేరణ పొందారు. వారు ప్రతి శనివారం భోజనం ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ, ఈ వారం కూడా భోజనాన్ని సమకూర్చారు. మానవత్వం ఉట్టిపడే ఈ కార్యం వారికి ఎంతో పేరు తెచ్చింది.పొదిలి కాలేజీ రోడ్డులో భోజన పంపిణీఈ వారం కూడా భోజనం ఏర్పాటు చేసి, దానిని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని ఒకే ఏరియాలో పంపిణీ చేశారు. భోజనాన్ని స్వీకరించిన వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సేవా కార్యక్రమాల వల్ల సమాజంలో ప్రేమ, అనురాగాలు పెరుగుతాయని వారు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, శ్రీను తదితరులు పాల్గొని, తమ మద్దతును అందజేశారు. "పేరుకే కాదు, సేవలోనే అసలైన మహోన్నతతనం దాగుంది" అని వారు స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు దేవన్నపేటలో (సభాస్థలి) చేయాల్సిన ఏర్పాట్లు మరియు సభాస్థలికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదాలును,పార్కింగ్ స్థలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా



ధర్మారెడ్డి,దాస్యం వినయ్ భాస్కర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపనేని నరేందర్,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ లో ఇన్నోవేషన్‌ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పై 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ యఫ్ డి పి ఘనంగా ముగింపు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐసీటీ ) మరియు భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఏం ఓ ఈ ఎస్,ఎంఐసి స్పాన్సర్ చేశారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి వెల్లడికాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కిట్స్ డబ్ల్యు లో మార్చి 10-15, 2025 తేదీలలో ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ యఫ్ డి పి ని విజయ వంతంగా నిర్వహించబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ఈరోజు, దీని ముగింపు కార్యక్రమం కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ యఫ్ డి పి ని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏఐసిటిఇ మరియు భారత ప్రభుత్వం యొక్క విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఎంఓఇఎస్,ఎంఐసి స్పాన్సర్ చేశాయిఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ,కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతా రావు మరియు కిట్స్ వరంగల్ కోశాధికారి పి.నారాయణరెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే మరియు కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్, ఐస్వేర్ ఆర్ ఈ అధ్యాపక బృందంను యఫ్ డిపిని విజయ వంతంగా నిర్వహించి నందుకు అభినందించారు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, యఫ్ డిపి లక్ష్యాలను పాల్గొనేవారు విజయవంతంగా సాధిస్తారని వివరించారు.ఇది అధ్యాపక సభ్యులకు తాజా బోధనా విధానాలు,పరిశోధన అంతర్దృష్టులు మరియు ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత రంగాలలో ఆచరణాత్మక అనువర్తనాలను కూడా అందిస్తుంది. అధ్యాపకులు వారి రంగాలలో తాజా పురోగతుల గురించి తెలుసుకునేలా చేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది.ఆవిష్కరణ మరియు పరిశ్రమ-విద్యా సహకారాన్ని నడిపించడానికి విద్యావేత్తలలో వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.యఫ్ డిపి లక్ష్యాల ఉద్యోగ సముపార్జన లో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపి ముగించారు.అని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, ప్రొఫెసర్ డాక్టర్ కె. రాజ నరేందర్ రెడ్డి, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, అండ్ రీసెర్చ్ ఇన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఐస్వేర్ ఆర్ ఈ అధిపతి ప్రకారం, ముగింపు కార్యక్రమం ఇంటరాక్టివ్ సెషన్‌తో ముగిసింది,గత ఐదు రోజులుగా అధ్యాపకులు ఆచరణాత్మక కార్యకలాపాలు, కేస్ స్టడీస్ మరియు సహకార చర్చలలో శిక్షణ పొందారు. యఫ్ డిపి జ్ఞాన మార్పిడి, వినూత్న ఆలోచనలను పెంపొందించడం మరియు వ్యవస్థాపక పద్ధతుల అన్వేషణకు ఒక వేదికను అందించింది మరియు ఐటి వంటి అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు పారిశ్రామిక యఫ్ డిపి ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ డీన్ అకడమిక్స్, ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, డీన్‌లందరూ,వివిధ విభాగాల హెచ్‌ఓడీలు,కోఆర్డినేటర్, హెడ్, ఐస్వేర్ ఆర్ ఈ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, అండ్ రీసెర్చ్ ఇన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి మరియు యఫ్ డి పి కో-కోఆర్డినేటర్ ఈ సిఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.రాజు రెడ్డి, ఫిసికల్ సైన్సెస్ విభాగపు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, దేశవ్యాప్తంగా వివిధ సంస్థల నుండి అన్ని అధ్యాపకులు, సిబ్బంది మరియు 60 మంది ఇంజనీరింగ్ అధ్యాపక పార్టిసిపేంట్స్ చూరుకుగా పాల్గొని నిష్ణాతులు గా సమాయత్తం ఆయినారు.

## స్వచ్ఛ ఆంధ్రు-స్వచ్ఛ దివాస్



పెదకాకాని గుంటూరు (జనం రిపోర్టర్) :ఈరోజు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా ఐటిసి మాస్క్ బంగారు భవిష్యత్తు వారి ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జి ఎం సి కమిషనర్ పులి శ్రీనివాసరావు ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యమయంముగా ఏమిటి అనే దానిపైన స్టాల్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఫినిష్ సొసైటీ అండ్ టీం సభ్యులు పాల్గొన్నారు

## రాజవొమ్మంగి పి హెచ్ సిలో కంటి వైద్య నిపుణులతో ఉచిత కంటి వైద్య శిబిరం 61 మందికి కంటి పరీక్షలు,13 మందికి కంటి ఆపరేషన్లు




రాజవొమ్మంగి, మార్చి 15 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పి హెచ్ సిలో




ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం ఉదయం 9గం.లనుంచి మధ్యాహ్నం 1గం.లవరకు నిర్వహించారు ఈ కంటి వైద్య శిబిరంలో 61 కంటి పరీక్షలు నిర్వహించారు అందులో 13 మందికి కంటి ఆపరేషన్లు పడుతున్నట్లు ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ సుష్మా తెలిపారు ఆపరేషన్లు నిమిత్తం వారిని విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి పంపినట్లు తెలిపారు అలాగే పి హెచ్ సి ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర -. స్వచ్ఛ దివస్



పెదకాకాని(జనం రిపోర్టర్) :ఆరోగ్యాన్ని కబలిస్తున్న ప్లాస్టిక్ భూతం ప్లాస్టిక్ వ్యర్థాలతో పెను ప్రమాదంలో పర్యావరణం విపరీతమైన ప్లాస్టిక్ వాడకంతో విషతుల్యం అవుతున్న గాలి నీరు నేల రోడ్లపై విసిరేసిన కవర్లు తిని మృత్యువాత పడుతున్న మూగజీవాలు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించకపోతే భావితరాల వారి ఆరోగ్యం ప్రశ్నార్థకమే ప్రజా అవగాహన పెంపుతూ ప్లాస్టిక్ నియంత్రణపై మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సిమ్స్ కాలేజ్ మరియు భాష్యం స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్ల శుభ్రం చేస్తూ రోడ్లపై ఉన్న చెత్త చదరాన్ని తొలగించి పర్యావరణం గురించి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం మరియు భాష్యం స్కూల్ యాజమాన్యం పాల్గొని పర్యావరణం గురించి ప్లాస్టిక్ వాడకం గురించి పిల్లలకు తెలిసే విధంగా వారికి అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకోవాలని పిల్లలకు నూలుతో తయారు చేసినటువంటి సంచులను వాడాలని వాటి ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని పాలిథిన్ కవర్ వల్ల పొల్యూషన్ ఏర్పడి అనేక అనర్థాలకు దారితీస్తుందని రోడ్లమీద చెత్తాచెదారం పడకుండా పర్యావరణం కాపాడే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున స్కూలు విద్యార్థులు కాలేజీ విద్యార్థులు స్కూలు కాలేజీల యాజమాన్యం పాల్గొన్నారు



## మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతి





పెదకాకాని గుంటూరు (జనం రిపోర్టర్) :ఈరోజు గుంటూరు పట్టణంలో ఏసీ కాలేజి ఎదురుగా ఉన్నటువంటి మాన్యశ్రీ కాన్షిరాం 91వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందోలు శోభారాణి సముద్రాల పాల్గొని నివాళులు అర్పించారు చందోలు శోభారాణి మాట్లాడుతూ పూలే అంబేద్కర్ మరో రూపమే కాన్షీరాంని కొనియాడారు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే దిశగా కాన్షీరామ్ జీవితం యొక్క నిదర్శనమని రాజ్యాధికారం కోసం దేశం మొత్తం తిరిగి మాయావతిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టిన బహుజన నేత మాన్యశ్రీ కాన్షిరామని కొనియాడారు ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన యోధుడని కొనియాడారు రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరు మాన్యశ్రీ కాన్షీరామ్ ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఎప్పటికైనా రాజ్యాధికారం కచ్చితంగా మాన్యశ్రీ కాన్షీరాం ఆశించినట్టు బడుగు బలహీన వర్గాలు దళిత బహుజనులు రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని రాజ్యాధికారం చేపట్టాలని చందోలు శోభారాణి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సముద్రాల దళిత బహుజన నేతలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు

## ఏ.ఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ
### మండల విద్యాధికారి బండారి మధు



ఇబ్రహీంపట్నం, మార్చి 14 జనం రిపోర్టర్ : ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ( ఏఐ ) ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ( ఏ.ఐ ), డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్య శాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించిందని, దీనిలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 5 కంప్యూటర్లు అందివ్వడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ బండారి మధు రాగా, సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బండారి మధు మాట్లాడుతూ ఏఐ విద్యా ప్రణాళికను స్కూళ్లలో ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఎడ్యుటెక్ ఆధారిత శిక్షణ అందించనున్నారని, ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందిస్తారని, ఇది విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలి ( పర్సనలైజేడ్ లెర్నింగ్)ను మెరుగుపరచడంలో సహాయపడనుందన్నారు. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడనీకె ఈ వినూత్న కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కాంపల్లి భూపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మ, ఉపాధ్యాయులు జంగిలి అశోక్, సుమతి, రాజేందర్, స్వామి, ఉదయశ్రీ, నరేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ భవనాలకు నిధులు మంజూరు చేయండి
### సర్వసభ్య సమావేశం జెడ్పీటీసీ వడుగుల జ్యోతి



రాజవొమ్మంగి, మార్చి 15 జనం రిపోర్టర్:ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాజవొమ్మంగి జడ్పీటిసి వడుగుల జ్యోతి పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో అంగన్వాడి కేంద్రాలు శాస్వత భవనాలు లేక అద్దె భవనాలలో అంగన్వాడి సెంటర్లు నిర్వహిస్తున్నారని, మండలంలో 10 సంవత్సరాల క్రితం కొన్ని గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు మంజూరై పునాదులు స్టేజ్ లోనే ఉన్నాయని,కొన్నిచోట్ల గోడలు నిర్మించి ఉన్నాయని మరికొన్నిచోట్ల స్లాబులు వేసి ప్లాస్టింగ్ చేసి ఉన్నాయని,మరికొన్ని చోట్ల బిల్డింగ్స్ లేక అద్దె భవనాలలో అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్నారని తెలియజేశారు త్వరితగతిన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు,దీనిపై రంపచోడవరం ప్రాజెక్ట్ ఆఫీసర్ స్పందించి నూతన భవనాలకు,పాత భవనాలకు నిధులు మంజూరు చేసి పూర్తయ్యే విధంగా ఆదేశాలు ఇస్తామని సభలో చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు

## లారీ ప్రమాదంలో మెరుగు కుమార్ గౌడ్ మృతి...
### కార్మిక నాయకుడు కౌశిక హరి ఆధ్వర్యంలో రాస్తారోకో...
### మాఫియా ఆగడాలను అరికట్టడంలో పోలీసుల విఫలం హరి ఆరోపణ....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 15. పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దపేట గ్రామానికి చెందిన మెరుగు కుమార్ గౌడ్ అనే సేర్ఫ్ సిసి ఉద్యోగి ఉద్యోగ నిమిత్తం బైక్ పై వెళ్తుండగా, లారీ అతివేగంతో ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రమాదంలో మరణించడంతో ఒక్కసారిగా అంతర్గం మండల కేంద్రంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కార్మిక నాయకుడు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి సంఘటన స్థలానికి చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. అనంతరం హరి మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అవినీతి, అక్రమాలు రాజ్యం ఏలుతున్నాయని కౌశిక్ హరి పేర్కొన్నారు. ఇటీవల వివాదాస్పదంగా మారిన మట్టి తరలింపు తో రామగుండంలో మాఫియా కన్ను సన్నుల్లోనే ఇదంతా జరుగుతుందని, లారీలు ఓవర్ లోడ్ తో వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొనె పరిస్థితి ఏర్పడిందని యువకుని మరణానికి మట్టి మాఫియా కారణమని, అలాగే మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. అలాగే సిపిఐ ఎంఎల్ నాయకులు మెరుగు చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు.

## మృతి చెందిన ఆలకుంట సంపత్ కుటుంబాన్ని
### పరామర్శించిన, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 15.పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం అంతర్గాం టి టిఎస్ గ్రామంలో గల ఆలకుంట సంపత్ అనే వ్యక్తి నిజామాబాదులో గల్ఫ్ దేశాల ఏజెంట్ గా పని చేస్తున్నారు. కొన్ని కారణాలవల్ల అనుమానస్థితిలో మృతి చెందిన ఆలకుంట సంపత్ శనివారం వారి స్వగ్రామమైన అంతర్గ మండలంలోని అంతర్గ%శీ% టిటిఎస్ గల వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి నేను అండగా ఉంటానని, చావుకు కారణమైన వాళ్లందరిపై తప్పకుండా చర్య తీసుకోవాల్సిందిగా అలాగే ఆలకుంట సంపత్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించవలసిందిగా, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ఇన్చార్జి కోల సంతోష్, మాజీ సర్పంచ్ నుకరాజు, మాజీ ఉపసర్పంచ్ శశి కుమార్ ,మాజీ ఎంపిటిసి కొలిపాక మధుకర్ రెడ్డి, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు,ఇండిబేల్లి రవి, కొల్లూరి సమరం, జితేందర్, కుల సంఘం నాయకులు ఆలకుంట అంజయ్య, దండగుల సమ్మయ్య , ఆలకుంట రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్సిరామ్ జయంతి వేడుకలు



చొప్పదండి, (జనం రిపోర్టర్) :చొప్పదండి లోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్,మండల అధ్యక్షులు కడారి గంగరాజు అద్వర్యంలో కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన మాట్లడుతూ....బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన వారసుడు,అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనల విముక్తి మార్గమని నమ్మి తను చేస్తున్నటువంటి సైంటిస్టు ఉద్యోగాన్ని వదిలి, కుటుంబాన్ని కూడా వదిలిపెట్టి బాబాసాహెబ్ బాటలో కోట్లాదిమందిని నడిపించిన కార్యశీలి మాన్యవర్ కాన్షీరామ్ అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గంగరాజు, అరవింద్,రాజలింగం, స్వామి, వెంకట స్వామి, కనకయ్య, బసవన్న, నరసన్న, మొగిలి, రాజయ్య, శివ, శేఖర్, రాజయ్య, సాగర్, ఆనంద్, శ్రీనివాస్, అనిల్, హరీష్, మల్లేశం, లచ్చయ్య, రజాక్,రామారావు, అశోక్, రిషిలి తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక నేటి నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు
### -పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం
### : ఎంఈఓ సరియం రాజులు




ఎటపాక జనం రిపోర్టర్ మార్చి 16 : రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ఈ నెల 17 నుండి నిర్వహిస్తున్న నేపద్యంలో మండలం లోని రెండు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసినట్లు శనివారం మండల విద్యావనరుల శాఖ అధికారి సరియం రాజులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గొల్లగూడెం, ఎటపాక, పినపల్లి, కె.ఎన్.పురం,నల్లకుంట, నెల్లిపాక,సీతాపురం, గౌరిదేవిపేట,నందిగామపాడుతో 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,శ్రీ ఆదిత్యా ప్రయివేటు హైస్కూల్ 1 కలిపి మొత్తం 10 పాఠశాలల విద్యార్థులు




పదో తరగతి పరీక్షలకు సిద్ధపడగా రెండు పరీక్షా కేంద్రాలు కొత్తూరు నారాయణపురం ఆశ్రమ పాఠశాల,గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశామని,వాటిలో బాలురు 183, బాలికలు 116 మొత్తం 299 మంది బాలబాలికలు పరీక్షలు వ్రాసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో రెండు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాజరవ్వాలంటే కేవలం ఆటోలు,ద్విచక్ర వాహనాల ద్వారానే రావాలని,రవాణా సౌకర్యం మాత్రం విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చూసుకుంటారని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో విద్యార్థుల కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యుత్ సౌకర్యం,మంచినీటి సౌకర్యం,బల్లలు, మరుగుదొడ్లుతో పాటు అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు

## . స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్



జనం రిపోర్టర్ మార్చి 16 :జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీస్ అధికారులు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పరిసరాలను శనివారం శుభ్రం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్ లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వయంగా చీపురు చేత పట్టి



కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం రోజు "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ.....
### వారి సంక్షేమ పోలీసుల ధ్యేయం...
### -మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 15. ఆదివాసి కుటుంబాల సంక్షేమమే పోలీస్ ధ్యేయంగా వారికి అండగా ఉంటామని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల ) గ్రామంలో,తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ ,స్లోమ్యాన్ వారి సహకారంతో, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా "పోలీస్ మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్, నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెం



లకు చెందిన 365 కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంబం కి 5కిలోల బియ్యం, 5కిలోల గోధుమ పిండి, 2 కిలోల పప్పు ను అందచేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉండడం, వారిని విద్య వైద్య సదుపాయాలు అందే విధంగా చేస్తూ వారు ముందుకు వెళ్లే లాగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని, ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు. అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. గత సంవత్సరంలో ఈ ప్రాంతం వారికీ రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారం భీమిలి ఎస్సై విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
### ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు
### ప్రకృతి వనరులను రక్షించాలికల్తీ పదార్థాలకు దూరంగా విద్యార్థులుండాలి
### ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదు డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్




బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) :బాపట్ల జిల్లాలో ఘనంగా జరిగిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వేడుకలు. కల్తీ పదార్థాలకు దూరంగా విద్యార్థులుండాలని డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ హైస్కూల్, వెదుళ్ళపల్లి, బాపట్ల జిల్లా నందు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ డి. ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. తూనికలు కొలతల శాఖ నుండి రామ్ దాస్, కె. నాగేశ్వరరావు పాల్గొని, తూనికలు కొలతల గురించిన స్టాల్ ద్వారా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి బ్రహ్మం ఆరోగ్యం పట్ల, వ్యవసాయ శాఖ నుండి లక్ష్మీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన అంశాలపై మాట్లాడారు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్, హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారావు, వినియోగదారుల సంఘాల నుండి కరిముల్లా, బాలాజీరెడ్డి, డిసిపిసి సభ్యులు కట్టా శ్రీనివాసరావు, ఎస్ డి మతీన్, స్కూలు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హీరో సుమన్ చేతుల మీదుగా
### అవార్డు అందుకున్న పసుల రవికుమార్




కరీంనగర్, (జనం రిపోర్టర్) : హైదరాబాద్ లోని రవీంద్ర భారతి హైదరాబాదులో శుక్రవారం రాత్రి 8 గంటలకు తార అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఆధ్వర్యంలో వకులభరణం కృష్ణ మోహన్ రావు బీసీ కమిషన్ చైర్మన్ అధ్యక్షతన తారా అకాడమీ హైదరాబాద్ వారు పసుల రవికుమార్ చేస్తున్న సాహిత్య సేవలను,సామాజిక సేవలను గుర్తించి ఆహ్వానించి 2025 సంవత్సరం కు గాను సాహిత్య రత్న జాతీయ ఉగాది పురస్కారం అవార్డును ప్రముఖ సినిమా హీరో సుమన్ తల్వార్ చేతుల మీదగా అందజేశారు.కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ముఖ్య అతిథులు ప్రణయ్ కుమార్ సినిమా పాటల రచయిత గాయకులు గంటాడి కృష్ణ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ వెంకటరమణ మల్కాజ్గిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ సమక్షంలో కరీంనగర్ పట్టణం కు చెందిన వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కవి రచయిత లఘు చిత్రాల రైటర్ నటుడు దర్శకుడు నిర్మాత పసుల రవికుమార్ కు సాహిత్య రత్న జాతీయ అవార్డు అందించి శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ....ఈ అవార్డు ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను పెంచిందని తార అకాడమీ ద్వారా అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం 91వ జయంతివేడుకలు..

విజయవాడ (జనం రిపోర్టర్) : విజయవాడ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలను ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు అధ్యక్షతన వహించారు. సభలో ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పాల్గొని ముందుగా మాన్యశ్రీ కాన్షిరాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ, సాంస్కృతిక, సమానత్వానికి పునాది వేసిన సామాజిక సమానత్వ సిద్ధాంతకర్త కాన్షీరాం అన్నారు. పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ జిల్లా కవాస్పూర్ గ్రామంలో జన్మించిన కాన్షీరాం 1956లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసి తదనంతరం డెహ్రాడూన్‌లోని భారతీయ భూ వైజ్ఞానిక సర్వే విభాగంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూనే డిఫెన్స్ అండ్ రీసెర్చ్ డెవలప్మెంట్ పోటీ పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై డిఫెన్స్ లేబరేటరీలో ఉద్యోగాన్ని సంపాదించాడు. 1958లో పూనా పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ ఎక్స్ ప్లోసివ్స్ సంస్థలో పరిశోధనకారిగా కాన్షీరాం నియమించబడ్డాడు. కాన్షీరాం జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటనలు రెండు. ఒకటి తన సహ ఉద్యోగి గైని అంబేద్కర్ మరణ






వార్త విని ఏడవడం, రెండవ సంఘటన 1963లో కాన్షీరాం ఉద్యోగం చేస్తున్న సంస్థలో అంబేద్కర్, బుద్ధ జయంతి సెలవు దినాలను రద్దు చేయడం. ఈ రెండు సంఘటనలు కాన్షీరాంను అంబేద్కర్ సిద్ధాంతం పట్ల ఆకర్షణకు గురి చేశాయి. తన సహ ఉద్యోగి ఐన డి.కె. ఖపార్డే అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన గ్రంథాన్ని కాన్షీరాంకి ఇచ్చాడు. అది చదివిన కాన్షీరాం అంబేద్కర్ ఉద్యమానికి ఎలాగైనా కొనసాగింపు ఇవ్వాలని నిబద్ధుడై తన జీవితంలో సొంత కుటుంబాన్ని, సొంత ఆస్తిని కలిగి ఉండొద్దని, వివాహం చేసుకోకూడదు అని బహుజన సమాజమే తన కుటుంబంగా నిర్ణయించుకుని 30 పేజీలతో కూడిన ఉత్తరాన్ని రాసి తల్లిదండ్రులకు పంపించాడు. సైకిలే ప్రధాన సాధనంగాఇక కాన్షీరాం ఉద్యమానికి సైకిలే ప్రధాన సాధనం. సైకిల్ ముందు అంబేద్కర్ చిత్రపటం పెట్టుకుని, వివిధ ప్రాంతాలకు వెళ్తూ ప్రజలను, విద్యావంతులని కలుస్తూ అంబేద్కర్ ఉద్యమాన్ని పరిచయం చేసేవాడు. కాన్షీరాం ఆయన సహచరులు డీ.కే. ఖపర్డే తదితర ఉద్యోగులతో కలిసి 1978 డిసెంబర్ 6న బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(%దీూవీజుఖీ%) అనే సంస్థను ప్రారంభించి అంబేద్కర్ కృషి ద్వారా ఉద్యోగస్తులైన వారు పే బ్యాక్ టూ సొసైటీలో భాగంగా తమ జాతుల కోసం మేధస్సు, మనీ , టాలెంట్ అందించాలని ఉద్యోగస్తులకు మార్గ నిర్దేశం చేశాడు. అదేవిధంగా 1981 డిసెంబర్ 6 న బహుజన సమాజాన్ని రాజకీయ పోరాటం వైపు నడిపించడానికి దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి(డీఎస్-4) సంస్థను స్థాపించాడు. 1983 మార్చి 15న సైకిల్ మార్చు వందమందితో ప్రారంభమై 40 రోజులలో 3000 కిలోమీటర్లతో ఏడు రాష్ట్రాల్లోని 53 ముఖ్య పట్టణాలు ప్రధాన సెంటర్లో ప్రచారం చేసి అగ్రకుల రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను, ఏ విధంగా దోపిడీ చేస్తున్నారో వివరించారు. దాదాపు 15 ఏళ్ల పాటు బామ్ సేఫ్ మరియు డీఎస్-4 ద్వారా సామాజిక రాజకీయ పోరాటం చేసిన కాన్షీరాం ఇక బహుజన సమాజానికి సొంత పార్టీ ఉండాలనే అవసరతని గుర్తించి అంబేద్కర్ జన్మదినం



సందర్భంగా ఏప్రిల్ 14,1984 న బహుజన సమాజ్ పార్టీని పెట్టారు. "ఓటు హమారా రాజ్ తుమారా నహి చలేగా నహి చలేగా "అంటూ అగ్రకుల రాజకీయ నాయకులని భయభ్రాంతులకు గురిచేశాడు. విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ లేకపోవడం మూలంగా 50% పైగా ఉన్న బీసీలకు న్యాయం జరుగుతలేదని భావించి మండల్ కమిషన్ అమలు అయ్యేలా ఢిల్లీలో 46 రోజుల పాటు మహాధర్నా చేసి నేడు 27% బీసీ లు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందేలా మహత్తరమైన పోరాటం నిర్వహించాడు కాన్షీరాం.

## ఎన్నో విప్లవాత్మక పథకాలు..

తను బతికుండగానే బీఎస్పీని జాతీయ పార్టీగా చేయాలని భావించి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ తన రాజకీయ వారసురాలుగా మాయావతిని ప్రకటించి ఆమెని ముఖ్యమంత్రిని చేసి అతి తక్కువ కాలంలోనే ఉత్తరభారతంలోని అనేక రాష్ట్రాల్లో, దక్షిణ భారతంలోని రాష్ట్రాల్లో ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప కాలంలోనే బీఎస్పీ జాతీయ పార్టీ కావడంలో కాన్షీరాం ఎన్నో ఏళ్ల శ్రమ, త్యాగం దాగి ఉన్నది. అలా బహెన్ మాయావతిని ముఖ్యమంత్రి చేసి కాన్షీరాం మహనీయుల పేరుతో అనేక విశ్వవిద్యాలయాలని నిర్మించడమే కాకుండా లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి అతి తక్కువ కాలం లోనే ఎన్నో విప్లవాత్మక పథకాలను కాన్షీరాం వెనుక ఉండి మాయావతి ద్వారా అమలు చేయించాడు. ఐదు రూపాయలు లేనటువంటి స్థాయి నుండి హెలికాప్టర్ ఎక్కే స్థాయి వరకు బహుజన సమాజాన్ని నిర్మించుకున్న కాన్షీరాం బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్ అనారోగ్య కారణంతో 2006 అక్టోబర్ 9 మహాపరి నిర్యాణం చెంది అవిశ్రాంత యోధుడుగా కోట్లాదిమంది బహుజనుల గుండెల్లో అమరుడుగా నిల్చిపోయాడు."భారత దేశాన్ని పాలించడమే మా లక్ష్యం"అని చెప్పిన కాన్షిరాం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని బందెల గౌతమ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్సులు కొదమల ప్రభుదాస్, పి. రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జి శామ్యూల్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగవరపు దేవా, జిల్లా నాయకులు దుష్యంత్,కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు నాగేశ్వరావు, ఒంగోలు జిల్లా నాయకులు, వెంకయ్య, విజయవాడ సిటీ నాయకులు ఉడుముల బుజ్జి, కే. వి. కోటేశ్వరరావు, రామ్మోహన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



వనపర్తి ప్రతినిధి/నర్వ/ ( జనం రిపోర్టర్):నర్వ మండల కేంద్ర లోని ప్రతిభ హైస్కూల్ లో విద్యార్థులు శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా,ప్రజాప్రతినిధులుగా,అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఒక్క రోజు విద్యార్థులు



కనపర్చిన తీరు ఉపాధ్యాయులను తల్లి తండ్రులను,గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ గా నవ్య శ్రీ,జిల్లా విద్యాధికారి గా శ్రీవర్ధిని,మండల విద్యాధికారిగా మంజుల,కరెస్పాండెంట్ గా మోక్షిత,ప్రిన్సిపల్ గా చెన్నకేశవులు,వైస్ ప్రిన్సిపల్ గా ప్రతిభ తో పాటు మరో 90మంది ఉపాధ్యాయులు గా వ్యవహరించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాడెంట్ టి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. అనంతపరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రతిభ పాఠశాల కరస్పండెంట్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సాయం చేసిన కొత్త జయపాల్ రెడ్డి



గంగాధర,( జనం రిపోర్టర్):గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామానికి చెందిన ద్యావ దుర్గయ్యకు ముగ్గురు ఆడపిల్లలు చాలా నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని కుటుంబం గడవని పరిస్థితి. అష్టకష్టాలు పడి ఇద్దరు కూతుళ్ళ పెళ్లి చేసాడు. ఆ పేద తండ్రి ఇప్పుడు చిన్న కూతురు ద్యావ జ్యోతికి మంచి సంబంధం రావడంతో పెళ్లి ఎలా చేయాలో తెలియని ఆ తండ్రి తెలిసినవారి సహకారంతో కొత్త జయపాల్ రెడ్డి ని సంప్రదించగా,జయపాల్ రెడ్డి పెద్ద మనసుతో ఆ ఆడపిల్ల పెళ్ళికి 5000 వేల రూపాయలతో పాటు 50కిలోల రైస్ అందించారు. గతంలో కూడా ఇదే కుటుంబానికి తాతయ్య,నానమ్మ లు చనిపోతే దహన సంస్కారలకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో 20 వేలు ఆర్థిక సహాయం చేసారు. ప్రతి ఆపద విషయంలో కొండయ్యపల్లి గ్రామానికి పెద్దన్నల అండగా నిలుస్తున్న కొత్త జయపాల్ రెడ్డి కి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## మొకిల కేకే ఫుడ్ కోర్ట్ లో అపశ్రుతి బిర్యానీలో ఈగలు!

### విచ్చలవిడిగా, అక్రమంగా మద్యం అమ్మకాలు , పట్టించుకోని అధికారులు

### పరిశుభ్రత పాటించని రెస్టారెంట్ లాపై చర్యలు తీసుకోవాలి




రంగారెడ్డి జిల్లా మార్చి 15 శంకర్పల్లి ( జనం రిపోర్టర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని మొకిలలో ఉన్న కె కె ఫుడ్ కోర్టు రెస్టారెంట్‌లో ఆహార ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. కొండకల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆ రెస్టారెంట్ నుండి హెూం డెలివరీ ద్వారా బిర్యాని ఆర్డర్ చేసుకొని తినే సమయంలో అందులో ఈగలు కనిపించాయని



ఆరోపించారు. ఈ ఘటనతో యువకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రత పాటించని రెస్టారెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. స్థానికులు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా కె కె ఫుడ్ కోర్టు లో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కేకే ఫుడ్ కోర్ట్ ఇన్చార్జి రాజు (పేరు మార్పు ముస్లిం వ్యక్తి) ఆధ్వర్యంలో అనేక గొడవలకు, కారకుడు అయ్యాడు. తనకు నచ్చని పార్టీ వాళ్లు ఎవరైనా వస్తే ఇష్టానుసారంగా ప్రవర్తించడం, వారిపైన గొడవలకు ప్రేరేపించడం ఇన్చార్జి నైజం. ఇకనైనా అధికారులు చర్య తీసుకొని ఆ డాబాను మూసివేయాల్సిందిగా కోరుచున్నారు ప్రజలు.

## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీలో చేరికలు....



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం: మార్చి 15.తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ టి ఆర్ ఎస్( డి)పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డా,వాసనపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో రామగుండం కాన్స్టెన్సీ డీజేఎఫ్ ప్రెస్ క్లబ్లోలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టీఆర్ఎస్ డి) చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని ఆదరించి పార్టీలో పని పనిచేయుటకు ఉత్సాహవంతులైనా యువకులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . వారిని స్వాగతిస్తున్నామని, అలాగే ఈరోజుప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ డి పార్టీలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా నీలం బిక్షపతి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా శెనిగరపు శివ క్రిష్ణ నునియమించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ.. పార్టీలో కొత్తగా నియమితులైన వారికి స్వాగతం పలుకుతూ, టిఆర్ఎస్ డి పార్టీని విస్తృతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లి ఎక్కువ సంఖ్యలో జన సమీకరణ చేయడంలో కష్టపడి శ్రమించాలని కోరారు. అలాగే ఇకముందు కూడా అన్ని విభాగాలకు సంబంధించి కమిటీలు వేయడం జరుగుతుందని, ఉత్సాహవంతులు ఎవరున్నా టిఆర్ఎస్ (డీ)లో కి రావాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన పార్టీలను ఎండగడుతూ, ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు. టిఆర్ఎస్ (డి) యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదునూరి నర్సింగ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోడేటి స్వరూప -శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శ్రీనివాస్, చిలుముల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్):శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 31 మంది రైతులు 55.35 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను అందజేయడం జరిగింది.

## కట్టెంపూడి లో గ్రామసభ..



పొన్నూరు( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామంలో శనివారం గ్రామ సచివాలయం వద్ద పొన్నూరు మున్సిపాలిటీలో విలీన గ్రామాల ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర రావు పాల్గొని గ్రామ ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో విలీనానికి గ్రామ ప్రజలు వ్యతిరేక వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీనం కావడం వలన తమ గ్రామం అభివృద్ధి కాదని మౌలిక వసతులు కూడా అరాకొరగా అందుతాయని వారు అధికారుల ముందు వెల్లడించారు. గ్రామపంచాయతీ గానే తమకు కావాలని వెల్లడించారు. మున్సిపాలిటీ విలీనానికి ముక్తకంఠంతో గ్రామ ప్రజలు వ్యతిరేకించారు. గ్రామ ప్రజాభిప్రాయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ద్వారా అందిస్తామని ఎంపీడీవో చంద్రశేఖర రావు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్ములిద్దాం

### స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో ఉన్నతాధికారులు పిలుపు



రాజవొమ్మంగి, మార్చి 15 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రత్యేక అధికారి కలెక్టర్ అంబేద్కర్ పాల్గొన్నారు ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమణి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు తహశీల్దార్ ఎ సత్యనారాయణ పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన ప్రజలకు కలిగే అనార్థాలను వివరించారు వ్యాపారస్తులు వద్ద ప్లాస్టిక్ కవర్లు ఉంటే ఈ నెల



31వ తేదీలోగా అమ్మేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం ప్లాస్టిక్ కవర్లు షాపుల్లో ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం విద్యార్థులతో ఈ కార్యక్రమంపై గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు అల్లూరి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్ములించాలని ప్రతిజ్ఞ చేశారు ఈకార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం

### జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్):జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగింది. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించాము జరిగింది అని, ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకొని, ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో 26.03.2025న బహిరంగ వేలం వేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలియజేయడం జరిగింది. మరింత సమాచారం కోసం, వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు ని సెల్ నంబర్ 8712670012 ద్వారా సంప్రదించవచ్చు. ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషలFacebook,X,Whatsapp మీడియాలో కూడా అందుబాటులో ఉంటాయి

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com